క్లుప్తంగా

మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలి



మహబూబాబాద్: పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈ సీహెచ్ ఉపేందర్, కౌన్సిలర్లు వెంకన్న, పద్మ, స్వాతి శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



తొర్రూరు రూరల్: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేసి శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు సైదులు, మధు, శివరాత్రి సందీప్, షేక్‌పాషా, సోమన్న, వీరన్న, వెంకన్నల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నెట్‌బాల్‌లో విద్యార్థుల ప్రతిభ



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. నిర్మల్ జిల్లాలో జరిగిన 6వ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన గద్దల వరుణ్, ప్రభాస్, సుమంత్, బానోత్ శ్రీరామ్ రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. శనివారం విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఖోఖో పోటీలకు ఎంపిక



కురవి: సీరోలు మండలం చింతపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్ తెలిపారు. అండర్–14 విభాగం బాలురు విక్రమ్, అజయ్, బాలికల జట్టుకు దిరావత్ మమత, దిరావత్ దీపిక, తేజావత్ దీప్తిక, అండర్–17 తారావత్ అరవింద్ గోపి రఘునందన్, భూక్య గణేష్, బూర్గుల దినేష్, బాలికల జట్టుకు వాంకుడోత్ మహేశ్వరీ, గడ్డం పూజిత ఎంపికయ్యారు. విద్యార్థులకు బాస్కెట్ బాల్ కిట్‌ను వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య సొంత ఖర్చులతో అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు

కురవి/చిన్నగూడూరు: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ఆయన స్వగృహంలో కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు, యాదవ కులస్తులు శనివారం కలిశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య ఆధ్వర్యంలో కలిసి వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్తాన్, నాయకులు విష్ణు, సత్యనారాయణ, వెంకన్న, పాల్గొన్నారు.

మద్దతిస్తే విజయం ఖాయం

దోర్నకల్: బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతోపాటు ప్రజలందరి మద్దతుతో ఘనవిజయం సాధిస్తానని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం బీఆర్‌ఎస్ నాయకులు, మంత్రి సత్యావతిరాథోడ్ మద్దతుదారులు మన్యుపాట్ని, మల్లం అనిల్, తాళ్లూరి హనుమంతరావు ఇళ్లకు వెళ్లి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌లతో చర్చలు జరిపారు. చర్చి కాంపౌండ్‌లో బిషప్ హౌజ్‌లో బిషప్ డాక్టర్ కోడి రెక్క పద్మారావుతో సమావేశమై మద్దనివ్వాలని కోరాడు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

కురవి: రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అరుణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కర్నం రాజన్న, నాయకులు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్రను వక్రీకస్తున్న బీజేపీ

నెహ్రూసెంటర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకరి వీరయ్య అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభ జిల్లా కేంద్రంలోని వీఆర్‌ఎన్ గార్డెన్స్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, గునిగంటి రాజన్న, రాజమౌళి, దుడ్డెల రామ్మూర్తి, కుర్ర మహేష్, సీతారాం పాల్గొన్నారు.



కురవి: అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సాయుధ పోరాట యోధుడికి సన్మానం

గార్ల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా శనివారం గార్లలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తోడేటి కొరమయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు, మండల కార్యదర్శి వెంకన్న, నర్సింహరావు, జనార్దన్, బిక్షమయ్య పాల్గొన్నారు.

నెల్లికుదురు: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను మండలంలోని వివిధ గ్రామాలల్లో ఘనంగా నిర్వహించినట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బిఅజయ్ సారథి అన్నారు. నిజాం నిరంకుశ పాలను వ్యతిరేకంగా పోరాడి అమరులైన వారికి శనివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, కుమార్, వెంకన్న, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, అనిల్, సుధాకర్ పాల్గొన్నారు.



నెహ్రూ సెంటర్: మాట్లాడుతున్న వీరయ్య



గార్ల: కొమురయ్యను సన్మానిస్తున్న నాయకులు

మహాసభలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వచ్చే నెల 12, 13 తేదీల్లో జరుగనున్న పీవైఎల్ రాష్ట్ర 8వ మహాసభలను విజయవంతం చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో శనివారం ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, హక్కుల కార్యకర్తలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులతో కలిపి ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్. ప్రదీప్, కోశాధికారిగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కాశీనాథ్‌తో పాటు సహాయ కార్యదర్శులు గా నాగిరెడ్డి, ప్రొఫెసర్ చక్రధర్, కె.నారాయణతో పాటు 150 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి చంద్రన్న, (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోతు అజయ్, హన్మేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్, రాకేష్, భరత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

మహబూబాబాద్ రూరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని, కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ అన్నారు. శనివారం గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో మహబూబాబాద్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్మాణం, తీసుకోవాల్సిన అనుమతులు, ప్రభుత్వ నిబంధనలు, జాగ్రత్తల గురించి తెలియజేశారు. సమావేశంలో టౌన్ సీఐ సతీష్, అర్చకులు లక్ష్మీనారాయణ చార్యులు పాల్గొన్నారు.

డీజే సౌండ్ తగ్గించాలి..

గూడూరు: గణపతి నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఫణిధర్ కోరారు. మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం మండలంలోని ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. డీజే సిస్టం సౌండ్స్ తగ్గించాలని, నిబంధనల ప్రకారం ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఎలాంటి సంఘటన జరిగినా నిర్వాహకులను బాధ్యులను చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాణాప్రతాప్, ఏఎస్సై శ్యాంసుందర్, హెడ్‌కానిస్టేబుల్ బిచ్చానాయక్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ సత్యనారాయణ

దోర్నకల్/కురవి/కొత్తగూడ: వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అన్ని రకాల అనుమతులు పొంది నిబంధనల ప్రకారం వేడుకలు నిర్వహించుకోవాలని డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు కోరారు. పట్టణంలో ఏర్పాటు చేస్తున్న వినాయక మంటప స్థలాలను శనివారం సీఐ పరిశీలించారు.

విద్యుత్ పర్మిషన్ తీసుకోవాలి

నర్సింహులపేట: వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో వినాయక విగ్రహాల వద్ద విద్యుత్ పర్మిషన్ తీసుకోవాలని ఏఈ పాండు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.1560 చలాన్ చెల్లించి, నాణ్యమైన సర్వీస్ వైరుతో కనెక్షన్ తీసుకోవాలని సూచించారు.

సమ్మెపై ప్రభుత్వ విధానం మారాలి

మహబూబాబాద్: అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వ విధానం మారాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, అంగన్‌వాడీ యూనియన్ల నాయకురాలు స్నేహబిందు, ఎల్లారీశ్వరి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగన్న, శ్రావణ్, వికాస్, హర్ష పాల్గొన్నారు.

గార్ల: అంగన్‌వాడీ టీచర్లు ఆయాల సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడనాడాలని ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు అన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం ప్రకటించాడు.



మహబూబాబాద్: ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

పెద్దవంగర: అంగన్‌వాడీ సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు మెట్టు నగేష్, రంగు మురళి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

పెద్దవంగర: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎర్రబెల్లి చారిటబుల్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో 200మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందించే వృత్తి నైపుణ్య శిక్షణలకు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీరామచంద్రయ్య శర్మ, ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ జ్యోతిర్మయి, ఎంపీటీసీ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు సంజయ్, సుధీర్, లింగమూర్తి, సీసీలు సుధాకర్ పాల్గొన్నారు.

ఇద్దరి రిమాండ్

గార్ల: వరకట్నం వేధింపులకు తాళలేక ఓ వివాహిత బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో భర్త, మామలను శనివారం డీఎస్పీ సత్యనారాయణ ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. గార్ల మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన లావుడ్యా దేవిని, భర్త లావుడ్యా బాబూరావు, మామ లావుడ్యా వీరన్న కొంతకాలంగా అదనపు కట్నం కోసం వేధించేవారు. వేదింపులు తాళలేక దేవి ఈనెల 11న గ్రామ సమీపంలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.

ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేత

గూడూరు: అక్టోబర్ 2వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు జీపీ కార్మికుల సంఘం నాయకులు బత్తుల వెంకన్న, ఎండి. మోహినొద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం సీఐటీయూ జిల్లా నాయకుడు బండ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన జీపీ కార్మికుల సమావేశం నిర్వహించారు. గతంలో 34 రోజులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయగా మంత్రి హామీ మేరకు సమ్మె విరమించామన్నారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి సమస్య పరిష్కరించలేదన్నారు. తిరిగి సమ్మె చేయనున్నట్లు మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కరణ్‌సింగ్‌కు సమ్మె నోటీసు అందించారు.

కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ అర్బన్: చదువుతున్న ప్రభుత్వ కళాశాలకు విద్యార్థులు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. విద్యతోపాటు, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ పాక్కుల సదానందం, వీరేందర్, గోవిందరావు, వెంకన్న, శ్రీనివాసరావు, అజీజ్ బేగ్, శ్రీనివాసరెడ్డి, గ్రంధాలయ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్లి అశోక్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మధు, శ్రీధర్ సింగ్ పాల్గొన్నారు.

'రానున్న ఎన్నికల్లో అధికారం కాంగ్రెస్‌దే'

గార్ల: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భూక్యా దళ్‌సింగ్, చీమల వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. శనివారం వారు మాట్లాడుతూ.. నేడు హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, వెంకట్‌లాల్, శంషాద్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

గూడూరు: కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం రాములుతండాకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎండి. యాకూపాష, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక..

వాచ్ ఉమెన్ ఆత్మహత్యాయత్నం

కేసముద్రం: ప్రిన్సిపాల్ వేధింపులను భరించలేక ఓ వాచ్ ఉమెన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. తొర్రూరుకు చెందిన మేడవరపు స్వరూప ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2008 నుంచి వాచ్‌ఉమెన్‌గా పనిచేస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం హాస్టల్‌లోని క్వార్టర్స్ గదిలోకి వెళ్లిన స్వరూప.. పలు రకాల టాబ్లెట్లను పొడిగాచేసి నీటిలో కలిపి తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై ప్రిన్సిపాల్ వేధింపుల కారణంగానే తన తల్లి స్వరూప ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితురాలి కుమారుడు సాయినాథ్ శనివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. దీనిపై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా.. గురుకులంలో వాచ్‌ఉమెన్‌గా పనిచేసే స్వరూప డ్యూటీ సక్రమంగా చేయకపోవడంతో వివరణ కోరుతూ ఆమెకు మెమో ఇచ్చామని, ఇందుకు ఆమె తనను బెదిరించాడని, తనపై తప్పుడు ప్రచారం చేయడానికే ఇలా చేసినట్లు తెలిపారు. కాగా, ఇదిలా ఉండగా పరిపాలనపరమైన కారణాల్లో భాగంగా ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక పాఠశాల ప్రిన్సిపాల్ విజయలలితను, భూపాలపల్లి జిల్లా కాటారం బదిలీ చేస్తూ గురుకులాల సెక్రటరీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా వాచ్‌ఉమెన్ స్వరూపను మహబూబాబాద్ గురుకుల హాస్టల్‌కు బదిలీ చేసినట్లు తెలిసింది.

సంక్షిప్త సమాచారం

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

కురవి: మండలంలోని కొత్తూరు(జీ) శివారు తాట్యతండా జీపీ పరిధిలోని పిల్లిగుండ్ల తండా నుంచి గుండ్రాతిమడుగు(విలేజ్) వరకు రూ.1.50కోట్లతో బీటీ రోడ్డు పనులను జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, నాయకులు బండి అనిల్‌రెడ్డి, రంజాన్, రవీందర్ రెడ్డి, పత్తి వెంకన్న, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభివృద్ధే లక్ష్యం

నెల్లికుదురు: ముదిరాజ్‌ల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండ వెంకన్న అన్నారు. మండలంలోని 16సొసైటీ గ్రామాల పరిధిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలోని 35 చెరువుల్లో 1.26లక్షల ఉచిత చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి అల్లు నాగమణి, చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ పాల్గొన్నారు.

పోరాట ఫలితమే గిరిజనేతరులకు 'గృహలక్ష్మి'

బయ్యారం: ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనేతరులకు గృహలక్ష్మి పథకంను వర్తింపజేయాలని తాము చేసిన పోరాటఫలితంగానే సీఎం కేసీఆర్ స్పందించారని ఇల్లందు నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న మెస్సు ఉషారాణి శనివారం తెలిపారు. సమావేశంలో నాయకులు వినయ్‌బాబు, విజయ్‌ముదిరాజ్, ఉపేందర్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, గణేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బయ్యారం: ఈనెల 24 న భద్రాద్రి జిల్లా ముకుందాపురంలో నిర్వహించనున్న ఇఫ్టూ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ముఖ్తార్‌పాషా వర్ధంతి సభ పోస్టర్లను శనివారం మండలంలోని గంధంపల్లిలో ఇఫ్టూ నాయకులు ఆవిష్కరించారు. నాయకులు కృష్ణ, మదార్, సీతారామయ్య పాల్గొన్నారు.

నేడు తొర్రూరులో రెజ్లింగ్ ఎంపికలు

కురవి: ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి 14ఏళ్ల లోపు బాలబాలికలకు రెజ్లింగ్(కుస్తీ) ఎంపిక పోటీలను ఈనెల 17న(నేడు) తొర్రూరు జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఓజోన్‌పొర పరిరక్షణ దినోత్సవం

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఇన్‌చార్జ్ హెచ్‌ఎం చిన్నం ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాతారావు, అంజద్‌పాషా, అస్మత్‌పాషా, సురేష్ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన టీయూడబ్ల్యూజే నాయకులు

మహబూబాబాద్ రూరల్: ఎస్పీ జి.చంద్రమోహన్‌ను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా కార్యదర్శి ఉప్పల రంగాచౌదరి, జిల్లా కోశాధికారి గండి సీతారాం, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేద్దాం..

పెద్దవంగర: హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన విజయభేరి భహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్ శనివారం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మురళి, శ్రీనివాస్, సైదులు, వేణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గార్ల: గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎంపీఓ రజినికి పంచాయతీ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు దాసు, వీరస్వామి, సైదులు, రమేష్, రాజు, ప్రవీణ్, వీరన్న, నరేష్ పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ మార్పు

తొర్రూరు: విద్యతోనే సమాజ మార్పు సాధ్యమని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శనివారం వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాటోతు రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు సాగర్, శ్రీను, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలి

తొర్రూరు: పాలకుర్తి నియోజకవర్గ వాసులనే ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, శ్రీనివాస్, సమ్మయ్య, వెంకన్న, రాము పాల్గొన్నారు.

సామర్థ్యాల పెంపునకు ప్రాధాన్యమివ్వాలి

తొర్రూరు: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు ప్రాధాన్యమివ్వాలని విద్యాశాఖ జిల్లా ఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నతి పేరిట కొనసాగిన ఇంగ్లీష్ ఉపాధ్యాయ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆజాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ రవి, రిసోర్స్ పర్సన్లు సత్యనారాయణ, సతీష్‌రెడ్డి, ఆంటోని డిసోజా పాల్గొన్నారు.

ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో కేసముద్రం పీఏసీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దికొండ వెంకన్న శనివారం ప్రారంభించారు.

జిల్లా బయోసైన్స్ ఫోరం కమిటీ ఎన్నిక



మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ బయోసైన్స్ ఫోరం మానుకోట జిల్లా కమిటీ ఎన్నిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు శనివారం తెలిపారు. అధ్యక్షుడిగా దోనేపల్లి హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల శ్రీధర్, ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి భాస్కర్, కోశాధికారిగా సోమేశ్వర్, మహిళా కార్యదర్శిగా సునీతలను నియమించామన్నారు.

క్రైం కార్నర్..

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో పలువురి అరెస్టు

నెల్లికుదురు: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో పలువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తొర్రూర్ డీఎస్పీ వెంకటేశ్వరబాబు తెలిపారు. శనివారం డీఎస్పీ వివరాలను వెల్లడించారు. మండలంలోని మునిగలవీడు శివారు పంతులు తండాకు చెందిన గుగులోతు రవితో పాటు ఆయన కుటుంబ సభ్యులు వ్యవసాయ చెలుక వద్ద పనులు చేసుకుంటున్నట్లు తెలిపారు. పక్కనే ఉన్న వ్యవసాయ భూమివారు మండలంలోని బంజర గ్రామానికి చెందిన ఆరాల రవి, ఆయన కుటుంబ సభ్యులు సురేష్, అనిల్, సునీత, సుజాత, భాగ్యలక్ష్మిలు కలిసి గుగులోతు రవి కుటుంబంపై కర్రలు, గొడ్డళ్లతో దాడి చేసి గాయపరిచి కులం పేరుతో ఈనెల8న దూషించారన్నారు. గుగులోతు రవి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి, వారిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

కారు, బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

మరిపెడ: కారు బైక్ ఢీకొన్న సంఘటనలో తల్లి, కుమారుడికి గాయాలైన సంఘటన మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిపై సాయిబాబా ఆలయం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని లూనావత్ తండాకు చెందిన చిన్ని, కుమారుడు రవి ద్విచక్రవాహనంపై వీరారం మీదుగా మరిపెడకు వస్తున్న క్రమంలో తొర్రూరు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు సాయిబాబ ఆలయం సమీపంలో ఢీకొట్టింది. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. 108వాహనంలో పైలట్ ఉపేందర్, ఈఎంటీ యాకూబ్‌పఠాన్‌లు మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. చిన్ని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన నందిపాటి విజయ్ కుమార్ అనే వ్యక్తి అదృశ్యమైన ఘటనలో అతని సోదరుడు నందిపాటి వినోద్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని రూరల్ ఎస్సై రాంచరణ్ శనివారం తెలిపారు. మానసిక స్థితి సరిగా లేని విజయ్ కుమార్ ఈనెల ఒకటో తేదీన ఇంటినుంచి బయటకు వచ్చి మళ్లీ తిరిగి రాలేదన్నారు. అతడి ఆచూకీ కోసం విచారించినప్పటికి ఎలాంటి సమాచారం రాకపోవటంతో అతడి తమ్ముడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

కురవి: లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కురవి శివారులోని 365 జాతీయ రహదారిపై మూడుగుడిసెల తండా వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కురవి శివారు లింగ్యాతండా జీపీకి చెందిన ఇస్లావత్ సుధాకర్(32) మహబూబాబాద్ నుంచి బైక్‌పై కురవి వైపు వస్తున్నాడు. మూడు గుడిసెల తండా వద్దకు రాగానే వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే సుధాకర్ మృతి చెందాడు. కురవి పోలీసులు విచారణ చేస్తున్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి



మహబూబాబాద్ రూరల్: సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్, బీవీపీ ముఖ్య నేతలు చలపతిరావు, నాగేందర్ అన్నారు. భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో జాతీయ బృంద గీతాల పోటీలను స్థానిక మార్వాడి సత్రంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో నలుసాని ప్రభాకర్ రెడ్డి, గణేష్, కృష్ణ, అనిత, బీవీపీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కన్వీనర్ పురం భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన కిషన్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: ఎస్పీ జి.చంద్రమోహన్‌ను గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

ముగిసిన పాఠశాలల స్థాయి క్రీడలు

బయ్యారం: మండలకేంద్రంలో రెండురోజులపాటు కొనసాగిన పాఠశాలల స్థాయి క్రీడలు శనివారం ముగిశాయి. ఈక్రీడల్లో అండర్–17 కబడ్డీలో బాలుర విభాగంలో బయ్యారం బాలుర ఉన్నత పాఠశాల ప్రథమ, జెడ్పీఎస్‌ఎస్ వెంకట్రాంపురం ద్వితీయ, అండర్–14 విభాగంలో ఏహెచ్‌ఎస్ ఇర్సులాపురం ప్రథమ, ఏకలవ్య పాఠశాల ద్వితీయ, ఖోఖో, వాలీబాల్‌లో అండర్–17, 14 లలో ఏహెచ్‌ఎస్ ఇర్సులాపురం ప్రథమ, బయ్యారం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాలు సాధించారు. ఎంఈఓ పూల్‌చంద్ పర్యవేక్షణలో పీఈటీలు క్రీడాపోటీలు నిర్వహించారు.

ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు ప్రారంభం

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడల పోటీలను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ రామయ్య, పీడీ నాగయ్య, నోడల్ ఆఫీసర్ కొత్త జగన్మోహన్‌రెడ్డి, విజయసుశీల, పీఈటీలు కొప్పుల శంకర్, శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.

నెల్లికుదురు: ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో శనివారం ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభించారు.